# స్థానిక సంస్థలు



ప్రగతి పథంలో ఆంధ్రప్రదేశ్

# స్థానిక సంస్థలు

## (గ్రామీణ, పట్టణ ప్రాంతాల అభివృద్ధి)

**గౌ॥ ముఖ్యమంత్రి గారి ఫోన్ ఇన్ కార్యక్రమం)**

**25-12-2003 సాయంత్రం 5-30 గం॥ నుంచి 7-00 గం॥ వరకు**

(తేజ, మాటివి, విస్సా, ఇన్ కేబుల్‌లో ప్రత్యక్ష ప్రసారం)

- అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు
- ఈ రోజు ఏసుక్రీస్తు జన్మించిన పర్వదినం
- ఏసుక్రీస్తు, శ్రీరామచంద్రుడు, ప్రవక్త మహమ్మద్, బుద్ధుడు, మహాత్మాగాంధీ, మదర్‌థెరిస్సా మొదలైన మహనీయులంతా ప్రజల కష్టాలను తీర్చడానికి తమ జీవితాలను అంకితం చేశారు.
- అందుకే వారు మనకు చిరస్మరణీయులు.
- వీరు మనందరికి ఆదర్శం కావాలి.
- గత 9 ఏళ్ళుగా ఇదే ఆదర్శంతో మా ప్రభుత్వం పనిచేస్తున్నది
- రాష్ట్రాభివృద్ధి, ప్రజాసంక్షేమం, అన్ని రంగాలలో మన రాష్ట్రాన్ని, మన ప్రజలను అగ్రగాములుగా నిలపడం ప్రభుత్వ ధ్యేయం.
- ఆ లక్ష్య సాధనకు ప్రభుత్వం నిర్విరామంగా కృషి చేస్తున్న విషయం, మనం అనేక సత్ఫలితాలు సాధించిన విషయం మీ అందరికీ తెలుసు.
- మన దేశానికి కాని, మన రాష్ట్రానికి కాని గ్రామాలే పట్టుగొమ్మలు.
- మన రాష్ట్రంలో 26 వేలకు పైగా గ్రామాలు, 70 వేలకు పైగా జనావాసాలు వున్నాయి.

- మౌలికంగా అక్కడ నుంచి అభివృద్ధి జరిగితే తప్ప రాష్ట్ర సమగ్రాభివృద్ధి సాధ్యం కాదని గ్రహించి ప్రభుత్వం పల్లె సీమల అభివృద్ధికి ఎంతో ప్రాధాన్యం ఇస్తున్నది.
- 'దేశం బాగుపడాలంటే పల్లెలకు పదండి' అని గాంధీజీ పిలుపు ఇచ్చారు.
- కాని మనకు స్వాతంత్ర్యం వచ్చిన మూడున్నర దశాబ్దాల తర్వాత కూడ మన రాష్ట్రంలోని గ్రామాలలో జరిగిన అభివృద్ధి అంటూ ఏదీలేదు.
- 1983లో తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తర్వాతనే గ్రామసీమలలో అభివృద్ధి కృషి మొదలైంది.
- పాలనా వ్యవస్థను ప్రజల దగ్గరకు తీసుకువస్తేకానీ గ్రామాలలో అభివృద్ధి సాధ్యంకాదని గ్రహించి, తాలూకాల వ్యవస్థను రద్దుచేసి, మండలాలను ఏర్పాటు చేయడం జరిగింది.
- పటేల్, పట్వారి వ్యవస్థ తొలగింపు.
- ప్రజలకు మరింత చేరువలో ప్రభుత్వ సేవలు అందించేందుకు గ్రామ కార్యదర్శుల వ్యవస్థ ఏర్పాటు.
- మనది గ్రామస్వరాజ్య విధానం. కాజీ అప్పటిదాకా ఎంతో కాలంగా పంచాయితీలకు, స్థానిక సంస్థలకు ఎన్నికలు జరగడంలేదు.
- తెలుగుదేశం ప్రభుత్వం రాగానే స్థానిక సంస్థలకు ఎన్నికలు జరిపింది.
- గతంలో 32 ఏళ్ళలో 4 సార్లు స్థానిక సంస్థలకు ఎన్నికలు జరిగితే తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 14 ఏళ్ళలో 3 సార్లు ఎన్నికలు జరిపాం.
- మనది ప్రజాస్వామ్యం. ప్రత్యేకాధికారుల పాలన కాదు, ప్రజాపాలన వుండాలి.
- పరిపాలనలో ప్రజల భాగస్వామ్యం ఉండాలి.
- అందుకే క్రమం తప్పకుండా స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహిస్తున్నాం.
- స్థానిక సంస్థలకు మరిన్ని అధికారాలు, నిధులు ఇచ్చి వీటిని పటిష్టం చేస్తున్నాం.





- మౌలిక వసతులు మెరుగుపడితే తప్ప గ్రామాల అభివృద్ధి సాధ్యం కాదన్న ముందుచూపుతో గ్రామాలలో అన్ని మౌలిక వసతులను అభివృద్ధిచేయడం జరిగింది.
- పక్కారోడ్లు, పాఠశాలలు, హాస్టల్స్, ఆస్పత్రులు, మంచినీటి సౌకర్యం విద్యుత్ సౌకర్యం, పారిశుద్ధ్యం ఇలా అనేక సౌకర్యాలు కల్పించడం జరిగింది.
- గర్భస్థ శిశువు నుంచి, మనిషి జీవితం చివరిదశ దాకా అన్ని దశలలో ఏఏ సదుపాయాలు, సౌకర్యాలు అవసరమో వాటన్నిటిని మారుమూల గ్రామాలలో సైతం అందుబాటులోకి తేవడం జరిగింది.
- నీటిపారుదల సౌకర్యం పెంపు, తక్కువ ధరకు విద్యుత్, వ్యవసాయ గిడ్డంగులు, రైతుబజార్లు, సబ్సిడీ విత్తనాలు, ఎరువులు, గిట్టుబాటుధరలకే మార్కెటింగ్ సౌకర్యం తదితర చర్యల వల్ల రైతుల ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతున్నది.
- వివిధ వృత్తులవారికి ఆర్థిక సహాయం, ఆధునిక పరికరాలు ఇవ్వడం.
- పేదలకు ఇళ్ళ స్థలాలు, గ్రామీణ గృహ నిర్మాణం.
- స్వయం సహాయక సంఘాలు
- **పనికి ఆహార పథకం, జన్మభూమి, నీరు-మీరు**
- ఈ చర్యలన్నిటివల్ల గ్రామాలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నాయి.
- **తలసరి ఆదాయం పెరిగింది.**
- **పేదరికం తగ్గింది**

| | దేశంలో | మన రాష్ట్రంలో |
|---|---|---|
| మొత్తం పేదరికం | 26.01% | 15.77% |
| గ్రామీణ పేదరికం | 27.09% | 11.05% |

- మండల కార్యాలయాలలో కంప్యూటర్ల ఏర్పాటుతో అన్ని రకాల ప్రభుత్వ సేవలు సత్వరం అందే ఏర్పాటు.

- గ్రామసభ ద్వారానే అన్ని అభివృద్ధి పనులపై నిర్ణయం - పారదర్శకత
- ఈ చర్యలన్నీ గ్రామాలలో ప్రగతి బాటలు వేస్తున్నాయి.
- 1990-95 మధ్య గ్రామీణాభివృద్ధికి అప్పటి ప్రభుత్వం చేసిన ఖర్చు రూ. 739 కోట్లు మాత్రమే.
- 1995-2003 మధ్య గత 100 నెలలలో - అంతకు నాలుగు రెట్లకు పైగా రూ. 3122 కోట్లు ఖర్చు చేయడం జరిగింది.
- గ్రామీణ ప్రాంతాల అభివృద్ధితో పాటు పట్టణ ప్రాంతాల అభివృద్ధి.
- అన్ని మున్సిపాలిటీలు, నగరపాలక సంస్థలలో చక్కనిరోడ్లు, మంచినీటి సరఫరా మెరుగుదల
- భారీగా కళాశాలలు, సాంకేతిక విద్యాసంస్థలు, వృత్తి విద్యా కళాశాలల ఏర్పాటు - ఉన్నత విద్యావకాశాల పెంపు.
- క్రీడా సౌకర్యాల పెంపు
- ప్రయాణ సౌకర్యాల మెరుగుదల
- జిల్లా స్థాయి ఆస్పత్రులలో సౌకర్యాల మెరుగుదల, రెఫరల్ ఆస్పత్రుల ఏర్పాటు.
- అందుబాటులోకి ఆధునిక వైద్యం
- కోత లేకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా
- పారదర్శకమైన ఎలక్ట్రానిక్ పాలన
- ఇ-సేవతో ప్రభుత్వ సర్వీసుల అందుబాటు
- పట్టణ పేదరిక నిర్మూలన చర్యలు
- పచ్చదనం - పరిశుభ్రత
- ఈ విధంగా పట్టణాలలో మెరుగైన అభివృద్ధి
- గ్రామీణ, పట్టణ ప్రాంతాల అభివృద్ధితో స్వర్ణాంధ్రప్రదేశ్ లక్ష్యసాధనకు చేరువవుతున్నాం.





# గ్రామీణాభివృద్ధి

## స్థానిక సంస్థలు బలోపేతం :

- స్థానిక సంస్థలకు మరింత బలం చేకూర్చడానికి ప్రభుత్వం ఎన్నో చర్యలు తీసుకున్నది.
  - ఎ.పి.పంచాయతీ రాజ్ చట్టం (1994)
  - బి.సిలకు, మహిళలకు పంచాయితీ ఎన్నికలలో రిజర్వేషన్లు (బి.సిలకు 34%, మహిళలకు 33.33%)
  - పంచాయితీ రాజ్ సంస్థలకు ఎన్నికైన ప్రజాప్రతినిధులకు విధులు, బాధ్యతలపై భారీ ఎత్తున శిక్షణ కార్యక్రమం నిర్వహణ.
  - ప్రజలకు మరింతగా మేలు చేసే విషయంలో గ్రామపంచాయితీలు ఒకదానితో ఒకటి పోటీపడే విధంగా పంచాయతీల పనితీరు పర్యవేక్షణ వ్యవస్థ ఏర్పాటు.
- సహజ వనరుల నిర్వహణ, మానవవనరుల నిర్వహణ, ఉపాధి కల్పన, స్వయం సహాయ బృందాలు, పనుల కల్పన, మౌలికావసరాల పెంపు మొదలైన అంశాలపై యాక్షన్ కమిటీల ఏర్పాటు.
- గ్రామ సర్పంచ్ అధ్యక్ష తన యాక్షన్ కమిటీలు పనిచేస్తాయి.
- చక్కని ప్రణాళికతో గ్రామాన్ని అభివృద్ధి చేయడంలో ఈ కమిటీలు గ్రామ పంచాయితీకి సహకరిస్తాయి.

## స్థానిక సంస్థలకు మరిన్ని అధికారాలు :

- 73వ రాజ్యాంగ సవరణకు అనుగుణంగా స్థానిక సంస్థలకు మరిన్ని అధికారాలను, నిధులను ప్రభుత్వం కల్పించింది.
  - డి.ఆర్.డి.ఎ ఛైర్మన్‌గా జిల్లా పరిషత్ ఛైర్మన్ నియామకం.
  - డి.ఆర్.డి.ఎల స్థానంలో డి.పి.సిల ఏర్పాటుకు ఆర్డినెన్స్ రెడీ

- పి.హెచ్.సిలు, సబ్‌సెంటర్లు మండల పరిషత్ అధికార పరిధి కిందకు వస్తాయి.
- వికలాంగుల పెన్షన్లు, నిరుద్యోగ భృతి, వికలాంగులకు ఉపకరణాల సరఫరా వ్యవహారాలను జిల్లా పరిషత్ పరిధి కిందకు తీసుకువస్తున్నాము.
- బి.సి సంక్షేమ హాస్టల్స్ ఎక్కడ ఏర్పాటు చేయాలి, ఆ హాస్టల్స్‌కు బోర్డర్ల ఎంపిక, ప్రోత్సాహక అవార్డులు ఇచ్చే అధికారాలను జిల్లా పరిషత్‌కు కల్పించడం జరిగింది.
- సాంఘిక సంక్షేమ హాస్టల్స్ పర్యవేక్షణాధికారం మండల పరిషత్‌లు, గ్రామపంచాయతీలకు దఖలు.
- సాంఘిక సంక్షేమ హాస్టల్స్‌కు బోర్డర్ల ఎంపిక అధికారం మండల పరిషత్‌లకు బదలాయింపు.
- గ్రామాలలో ప్రభుత్వ ఖాళీ భూములు గ్రామ పంచాయితీల పరం.
- పశుగణాభివృద్ధి, మత్స్యశాఖలలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టే అధికారం జిల్లా పరిషత్‌లు / మండల పరిషత్‌లకు ఇవ్వడం జరిగింది.
- చేపలు పట్టడానికి సంబంధించిన లీజింగ్ హక్కులు గ్రామపంచాయితీలకు ఇవ్వడం జరిగింది.
- గ్రామీణ పశుగణాల యూనిట్లపై మండల పరిషత్‌లకు అధికారం
- సామాజిక అడవుల పెంపకం యంత్రాంగంపై జిల్లా పరిషత్‌లకు అధికారం
- అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి మార్కెటింగ్ శాఖ జిల్లా అధికారులను జిల్లా పరిషత్‌ల పర్యవేక్షణ కిందకు తీసుకువచ్చాం.
- అన్ని ప్రాథమిక విద్యా సంస్థలను పంచాయతీ రాజ్ సంస్థల పర్యవేక్షణ కిందికి తేవడం జరుగుతుంది.





## నిధులు :

- ❖ రాష్ట్ర మొదటి ఆర్థిక కమీషన్ కింద పంచాయితీ రాజ్ సంస్థలకు రూ. 363.95 కోట్లు బదలాయింపు.
- ❖ రాష్ట్ర రెండవ ఆర్థిక కమీషన్ కింద రూ. 150 కోట్ల మంజూరు.
- ❖ 2003-04 సంవత్సరానికి జిల్లా పరిషత్‌లకు రూ. 30 కోట్లు విడుదల
- ❖ 11వ ఆర్థిక కమీషన్ కింద 2003-04 సంవత్సరానికి గ్రామపంచాయితీలకు రూ. 185.24 కోట్లు విడుదల.
- ❖ సంపూర్ణ గ్రామీణ రోజ్‌గార్ యోజన కింద రెండు దశలలో రూ. 257 కోట్లు విడుదల
  - ఇప్పటివరకు రూ. 189 కోట్ల ఖర్చుతో 92,581 పనులు చేపట్టడం జరిగింది.
  - 42,860 పనులు పూర్తి
  - 239 లక్షల పనిదినాల సృష్టి

## వ్యాధుల నివారణ - పారిశుద్ధ్యం :

- ❖ మెదడువాపు, ఉదరకోశ వ్యాధి వంటి వ్యాధుల నివారణకు గ్రామపంచాయితీల ద్వారా పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహణ
- ❖ ఇందుకోసం ప్రతి జిల్లాకు రూ. 25 లక్షల విడుదల
- ❖ వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణానికి విస్తృత ప్రచారం
- ❖ 32.50 లక్షల వ్యక్తిగత మరుగుదొడ్లు మంజూరు
- ❖ ఇప్పటికే 16 లక్షల మరుగుదొడ్ల నిర్మాణం
- ❖ గ్రామ పంచాయితీలకు నిర్వహణాధికారం



## గ్రామీణ రహదారులు

- మన రాష్ట్రంలో 1,14,052 కిలోమీటర్ల గ్రామీణ రహదారులు వున్నాయి.
- గ్రామాలలో జీవన పరిస్థితులు మెరుగుపడాలంటే రహదారుల వ్యవస్థ చక్కగా వుండాలి.

  -వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్ కేంద్రాలకు చేర్చాలన్నా........

  -అవసరానికి తక్షణం ఆస్పత్రులకు వెళ్ళాలన్నా.....

  -చదువుకోడానికి విద్యాలయాలకి వెళ్ళాలన్నా మంచి రోడ్లు అవసరం

- మనరాష్ట్రంలో 96 శాతం గ్రామీణ రోడ్లు వున్నాయి.







- జాతీయ స్థాయితో పోల్చి చూసినా, కొన్ని ఇతర రాష్ట్రాలతో పోల్చి చూసినా మన రాష్ట్రంలో పరిస్థితి ఎంతో మెరుగు

**గ్రామీణ రోడ్లు వివిధ రాష్ట్రాలతో పోలిస్తే**

| వివరాలు | ఇండియా | ఆంధ్రప్రదేశ్ | కర్నాటక | ప.బెంగాల్ | పంజాబ్ |
|---|---|---|---|---|---|
| మొత్తం జనావాసాలు | 815298 | 67401 | 62919 | 47968 | 13549 |
| రోడ్ల సౌకర్యం గల జనావాసాలు | 461035 | 64722 | 57602 | 19069 | 12648 |
| శాతం | 57 | 96 | 92 | 40 | 93 |
| రోడ్ల సౌకర్యం లేని జనావాసాలు | 354263 | 2679 | 5317 | 28899 | 901 |
| శాతం | 43 | 4 | 8 | 60 | 7 |

- ❖ గ్రామీణ రహదారుల అభివృద్ధికి గత 5 ఏళ్లలో రూ. 2463 కోట్లు ఖర్చుపెడితే, 1989-94లో కేవలం రూ. 264 కోట్లు మాత్రమే ఖర్చు చేయడం జరిగింది.
- ❖ అంటే దాదాపు పదిరెట్లు ఎక్కువ

### రాష్ట్రంలో రహదారుల ప్రగతి

| | | 1989-94 | 1995-03 |
|---|---|---|---|
| రోడ్ల సౌకర్యం గల జనావాసాలు | | 3180 | 16176 |
| ఖర్చు చేసిన మొత్తం | | రూ. 264 కోట్లు | రూ. 2463 కోట్లు |
| రోడ్ల విస్తీర్ణం | | | |
| సిమెంటు రోడ్లు | కి.మీ. | 34 | 690 |
| తారురోడ్లు | కి.మీ. | 1048 | 11611 |
| మెటల్ రోడ్లు | కి.మీ. | 4005 | 9766 |
| కంకర రోడ్లు | కి.మీ. | 1237 | 14570 |
| మొత్తం | కి.మీ. | 6324 | 36637 |

- ❖ వచ్చే 3 ఏళ్ళలో రూ. 1833 కోట్లతో కొత్తగా 17,770 కిలోమీటర్ల రోడ్ల నిర్మాణం
- ❖ గత 9 ఏళ్లలో పనికి ఆహార పథకం, తదితర పథకాల కింద రూ. 2706 కోట్లతో 36,241 కి.మీ. రోడ్లు వేయడం జరిగింది.
- ❖ 1989-94 మధ్య వివిధ పథకాల కింద కేవలం రూ. 23.50 కోట్లతో 1245 కిలో మీటర్లు రోడ్లు వేశారు.
- ❖ ప్రధాన మంత్రి గ్రామీణ సడక్ యోజన పథకం
- ❖ నాబార్డ్.





## నీటిసరఫరా

- ❖ నీరు అత్యంత విలువైన ప్రకృతి వనరు.
- ❖ బతకడానికి ప్రాథమిక అవసరం.



- ❖ సురక్షితం కాని నీటిని తాగడం వల్లనే 70 శాతం జబ్బులు వస్తున్నాయి.
- ❖ సరిపోయేంతగా, సురక్షితమైన నీటిని అందించడం నాగరికత అభివృద్ధికి కొలమానం.

❖ అనేక ఇతర రాష్ట్రాలతో పోల్చి చూసుకుంటే మన రాష్ట్రంలో గ్రామీణ మంచి నీటి సరఫరా పరిస్థితి ఎంతో మెరుగ్గా వుంది.

**గ్రామీణ నీటి సరఫరా పూర్తిస్థాయి సరఫరా ఉన్న జనావాసాలు**

| భారత ప్రభుత్వ వివరాల ప్రకారం | సాధించిన లక్ష్యం (శాతాలలో) |
|---|---|
| ఆంధ్రప్రదేశ్ | 96.40 |
| పశ్చిమ బెంగాల్ | 93.69 |
| కర్ణాటక | 81.66 |
| పంజాబ్ | 78.36 |
| మహారాష్ట్ర | 69.25 |
| భారత దేశం మొత్తం | 93.50 |

❖ గ్రామీణ నీటి సరఫరాకు సంబంధించిన వివిధ అంశాలలో గత వంద నెలలలో ఎన్నోరెట్లు అభివృద్ధి

**గ్రామీణ నీటి సరఫరా పథకం కింద సాధించిన లక్ష్యాలు**

| | 1989 వరకు | 1989 - 1994 | 1995 - 2003 | మొత్తం |
|---|---|---|---|---|
| మొత్తం ఖర్చు (రూ. కోట్లు) | 179.77 | 425.88 | 3167.68 | 3800.33 |
| పూర్తయిన జనావాసాలు | 9,529 | 10,736 | 30,649 | 50,914 |
| రక్షిత మంచి నీటి పథకాలు | 4,920 | 5,540 | 22,449 | 32,909 |
| చేతి పంపులు | 88,200 | 70,550 | 1,13,929 | 2,72,679 |





❖ సెక్టర్ రిఫామ్స్ ప్రాజెక్టు కింద 7 జిల్లాలలో (ఖమ్మం, నల్లగొండ, ప్రకాశం, చిత్తూరు, గుంటూరు, తూర్పుగోదావరి, నెల్లూరు) రూ. 277 కోట్లతో మంచినీటి సరఫరా పథకాలు

❖ తాగునీరు సురక్షితంగా లేని జనావాసాలలో రక్షిత మంచినీటి సరఫరాకు గత 9 ఏళ్ళలో 34 సబ్‌మిషన్ ప్రాజెక్టులను చేపట్టడం జరిగింది.

**సబ్ మిషన్ ప్రాజెక్టులు**

| | 1991 - 1994 | 1995 - 2003 | మొత్తం |
|---|---|---|---|
| మంజూరైన ప్రాజెక్టులు | 24 | 34 | 58 |
| అంచనా వ్యయం (రూ.కోట్లు) | 180.55 | 688.54 | 869.09 |
| మంజూరైన జనావాసాలు | 1419 | 2797 | 4216 |
| పూర్తయిన ప్రాజెక్టులు | 3 | 46 | 49 |
| పూర్తయిన జనావాసాలు | 7 | 3665 | 3672 |
| ఖర్చు (రూ. కోట్లు) | 25.05 | 725.11 | 750.16 |

❖ పూర్తయిన సబ్‌మిషన్ ప్రాజెక్టులలో కొన్ని ప్రధానమైనవి.

## పూర్తయిన భారీ ప్రాజెక్టులు

ప్రాజెక్టు :- కోనసీమ (ఎస్.ఎం.పి. ప్రాజెక్టు)

- అంచనా ఖర్చు — రూ. 83.14 కోట్లు
- నిర్దేశిత జనాభా — 4.04 లక్షలు

## పూర్తయిన భారీ ప్రాజెక్టులు

ప్రాజెక్టు :- సిద్ధిపేట (ఎస్.ఎం.పి. మరియు నాబార్డు నిధులు)

- అంచనా వ్యయం — రూ. 60.30 కోట్లు
- జనాభా — 2.06 లక్షలు





## పూర్తయిన భారీ ప్రాజెక్టులు

ప్రాజెక్టు :- ఉద్దానం (ఎస్.ఎం.పి. ప్రాజెక్టు)

- అంచనా ఖర్చు — రూ. 31.51 కోట్లు
- జనాభా — 2.277 లక్షలు

## పూర్తయిన భారీ ప్రాజెక్టులు

ప్రాజెక్టు :- సత్యసాయి ప్రాజెక్టు

| జిల్లా | పథకాలు | అంచనా ఖర్చు (రూ.కోట్లు) | జనాభా (లక్షలు) | అమల్లోకి వచ్చిన సంవత్సరం |
|---|---|---|---|---|
| అనంతపురం | 22 CPWS<br>282 PWS | 250.00 | 11.50 | 1998 |
| మహబూబ్‌నగర్ | 03 | 22.60 | 2.13 | 2001 |
| మెదక్ | 08 | 26.70 | 2.10 | 2001 |
| మొత్తం | 33 CPWS<br>282 PWS | 299.30 | 15.73 | |

❖ పురోగతిలో వున్న ప్రాజెక్టులు

### నల్గొండ గ్రామీణ నీటి సరఫరా పథకం

| | |
|---|---|
| ➤ అంచనా వ్యయం | రూ. 147.20 కోట్లు |
| ➤ జనాభా | 6.75 లక్షలు |
| ➤ నిర్దేశిత గడువు | జూన్ 2004 నాటికి 75 జనావాసాలు<br>మిగిలినవి మార్చి 2005 నాటికి |

### అచ్చంపేట గ్రామీణ నీటి సరఫరా పథకం

**మహబూబ్‌నగర్ జిల్లా**

| | |
|---|---|
| ➤ అంచనా వ్యయం | రూ. 61 కోట్లు |
| ➤ జనాభా | 3.72 లక్షలు<br>(1991 జనాభా లెక్కల ప్రకారం) |
| ➤ నిర్దేశిత గడువు | డిసెంబరు 2004 |





❖ 1995 - 96 నుంచి తీవ్రమైన కరవు.

❖ గ్రామ ప్రాంతాలలో వేసవిలో నీటి సరఫరాకు 1995-96లో రూ. 462.26 కోట్లు ఖర్చు పెట్టడం జరిగింది.

### గ్రామీణ నీటి సరఫరా కరువు నివారణ వ్యయం (రూ.కోట్లలో)

| సంవత్సరం | వ్యయం |
|---|---|
| 1995 - 96 | 30.54 |
| 1996 - 97 | 7.22 |
| 1997 - 98 | 17.36 |
| 1998 - 99 | 22.22 |
| 1999 - 2000 | 46.24 |
| 2000 - 01 | 38.76 |
| 2001 - 02 | 55.95 |
| 2002 - 03 | 76.94 |
| 2003 - 04 | 167.01 |
| మొత్తం | 462.24 |

❖ 2007 నాటికి రూ. 4000 కోట్ల ఖర్చుతో 38,082 జనావాసాలకు రక్షిత మంచినీటి సరఫరాకు చర్యలు

# గ్రామీణ పారిశుద్ధ్యం

## సంపూర్ణ పారిశుద్ధ్యం - మరుగుదొడ్ల నిర్మాణం - ప్రయోజనాలు

- శిశు మరణాలలో తగ్గుదల (ప్రస్తుత రేటు 66)
- నీటివల్ల వచ్చే వ్యాధుల నివారణ
- ఆడపిల్లలు, మహిళలకు గౌరవం
- వృద్ధులకు, అంగవికలురకు సౌకర్యం
- గ్రామాల్లో పరిసరాలు శుభ్రంగా ఉండే అవకాశం
- 1994 వరకు 1,61,270 మరుగుదొడ్లు
- 1995 నుంచి నవంబర్ 2003 నాటికి 33,38,323







## వివిధ పథకాల కింద......చేపట్టిన మరుగుదొడ్లు

| | 1989-94 | 1995-2003 |
|---|---|---|
| 1. సిఆర్ఎస్‌పి | 1,86,184 | 5,69,232 |
| 2. హడ్కో | - | 5,39,414 |
| 3. ఐ.ఎస్.ఎల్.సి | - | 50,000 |
| 4. ఖమ్మం స్పెషల్ ప్రాజెక్టు | - | 16,822 |
| 5. టిఎస్‌సి | - | 19,76,671 |
| మొత్తం | 1,86,184 | 31,52,139 |
| | | 33,38,323 |

### సాధించిన విజయాలు :

- ఖమ్మం జిల్లా దమ్మపేట, సత్తుపల్లి మండలాలలో 98 శాతం ఇళ్లలో వ్యక్తిగత మరుగుదొడ్లు ఉన్నాయి. ఈ మండలాల్లోని పాఠశాలల్లో నూటికి నూరు శాతం మరుగుదొడ్లు.
- నిజామాబాద్ జిల్లాలో ఏడాదిలో లక్ష మరుగుదొడ్ల నిర్మాణం - వీటిలో 95 శాతం వినియోగంలో ఉన్నాయి.
- టాయిలెట్ - కమ్ - బాత్‌రూమ్ పద్ధతిలో చేపట్టిన మరుగుదొడ్ల నిర్మాణానికి ప్రోత్సాహం - మహిళలకు వెసులుబాటు.
- పలు గ్రామ పంచాయితీలు, గ్రామాలు నూటికి నూరు శాతం పారిశుద్ధ్యం సాధించే దిశలో పయనిస్తున్నాయి.
- ఈ పథకం వల్ల ప్రజల్లో సంతృప్తి ఉంది. ఎంతో మంది ఈ కార్యక్రమాన్ని అభినందిస్తున్నారు.
- పాఠశాలల్లో పారిశుద్ధ్యం - మరుగుదొడ్ల నిర్మాణం :

  మంజూరైనవి - 58,000

  నవంబర్ 2003 వరకు - 22,707

✶ 2004-05 నాటికల్లా అన్ని పాఠశాలలు, అంగన్‌వాడీలలో మరుగుదొడ్ల నిర్మాణాలు.

## సంపూర్ణ పారిశుద్ధ్య ఉద్యమం కోసం చేపట్టవలసిన చర్యలు :

- సమాజంలోని వివిధ వర్గాల ప్రజలను పారిశుద్ధ్య అంశాలపై చైతన్యపరచడం, భాగస్వాములను చేయడం.
- ముఖ్యంగా ఈ కార్యక్రమాల్లో మహిళల పాత్ర ఎంతో అవసరం.
- ప్రగతిని ఎప్పటికప్పుడు సమీక్షించడం.
- సాంస్కృతిక కార్యక్రమాలు...ఎగ్జిబిషన్ల ద్వారా సంపూర్ణ పారిశుద్ధ్య ఉద్యమాన్ని ప్రచారం చేయడం.
- వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణ సామాగ్రి సరఫరా వంటివి.

## భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక :

- 2003-04 నాటికి ఉన్న 920-15 కోట్ల మొత్తంతో 33,46,000 వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం.
- 2006-07 నాటికి రూ. 753.22 కోట్ల ఖర్చుతో 27,30,000.
- మొత్తం రూ. 1653.37 కోట్ల వ్యయంతో 60,76,000 మరుగుదొడ్ల నిర్మాణం.
- పాఠశాల మరుగుదొడ్ల పథకం కింద 2003-04 నాటికి ఉన్న రూ. 116 కోట్ల మొత్తంతో 58,000 లెట్రిన్లు.
- అంగన్‌వాడీల్లో రూ. 45 కోట్ల వ్యయంతో 22,500 లెట్రిన్లు
- మొత్తం మరుగుదొడ్ల నిర్మాణానికి రూ. 1814.37 కోట్ల వ్యయం.

## పట్టణ పాలనలో సమూల మార్పు :

- ఆంధ్రప్రదేశ్ జనాభాలో 27% అంటే 2.05 కోట్ల మంది పట్టణ ప్రాంతాలలో నివసిస్తున్నారు.
- గత దశాబ్ద కాలంలో పట్టణ జనాభా 14.63% పెరిగింది. 2020 నాటికి అది 50%కు చేరుకోవచ్చునని అంచనా.





## మా ప్రాధాన్యత

- ఉత్తమ జీవన స్థితిగతులు, అత్యుత్తమ మౌలిక సదుపాయాలు, వీటితో బాటు ప్రజలతో సన్నిహితంగా ఉంటూ సంస్కరణల పట్ల మొగ్గ చూపే బాధ్యతాయుతమైన భాగస్వామ్యం అందించే ప్రభుత్వం ద్వారా ఫలవంతమైన పట్టణ వాతావరణ పరిస్థితులు కల్పించాలనేది మా ధ్యేయం.


| 1994కు ముందు పురపాలక సంస్థల స్థితి | గత 8 ఏళ్ళలో (1995-2003) సాధించినవి |
|---|---|
| 80% పురపాలక సంస్థలలో జీతాల బకాయిలు. | జీతాల బకాయిలు చెల్లించడమే కాక పురపాలక సంఘాల ఆదాయం రూ. 318 కోట్ల నుంచి రూ. 856 కోట్లకు పెరిగింది. |
| ఎ.పి.ట్రాన్స్‌కోకు చెల్లించవలసిన విద్యుత్ బకాయిలు రూ. 235 కోట్లు. | ఎ.పి.ట్రాన్స్‌కోకు రూ. 235 కోట్ల బకాయిలు చెల్లించబడ్డాయి. |
| మున్సిపల్ పెన్షనర్లకు పెన్షన్ బకాయిలు రూ. 35 కోట్లు | పెన్షన్ బకాయిలు రూ. 35 కోట్ల చెల్లింపు |
| హడ్కో / ఎల్.ఐ.సి/ ఎస్.బి.హెచ్ వంటి సంస్థలకు "డెట్ సర్వీసింగ్" | రూ. 660 కోట్ల బకాయిల చెల్లింపు |
| 650 ఏళ్ళ ఆడిట్ పెండింగ్ | 500 ఏళ్ళ ఎకౌంట్ల ఆడిట్ పూర్తి |
| వివిధ పన్నుల రేట్ల సవరణ జరగలేదు | 9 ఏళ్ళ తరువాత 2002-03లో ఆస్తిపన్ను సవరింపబడింది. దీనితో ఆదాయం 100 కోట్లు పెరిగింది. 44% ఆదాయం వృద్ధి రేటు సాధింపబడింది. |

| 1994కు ముందు పురపాలక సంస్థల స్థితి | గత 8 ఏళ్ళలో (1995-2003) సాధించినవి |
|---|---|
| 493 కిలోమీటర్ల రోడ్లపై రూ.9 కోట్లు ఖర్చు | 4374 కిలో మీటర్ల రోడ్లకు రూ. 189 కోట్ల వ్యయం. |
| 635 కిలోమీటర్ల మురుగు కాలువలు | 5683 కిలో మీటర్లు |
| 511 కి.మీ. వీధి దీపాలు | 11492 కి.మీ. |
| అన్ని వనరుల నుండి మున్సిపాలిటీల ఆదాయం రూ. 250.51 కోట్లు. | అన్ని వనరుల నుంచి మున్సిపాలిటీల ఆదాయం రూ. 1637 కోట్లు. |
| మొత్తం వ్యయంలో సిబ్బందిపై ఖర్చు 36% | 2002-03లో 24% |
| పారిశుద్ధ్యం / వీధిదీపాలు వంటి పౌరసేవలు బయటి వారికి అప్పగింత - అంతంత మాత్రం | 31% బయటి వారికి అప్పగింత |
| 1991-95 మధ్య ప్రధాన పనుల పై మొత్తం వ్యయం రూ. 94.62 కోట్లు. | 1995-2003 మధ్య రూ. 814.99 కోట్లు. |
| ఆపరేషన్, మెయింటెనెన్స్ ద్వారా వచ్చే రాబడి 38% | ఆపరేషన్, మెయింటెనెన్స్ ద్వారా వచ్చే రాబడి 60% |






## పురపాలక సంస్థల ఆదాయం - విశ్లేషణ




## ఎస్టాబ్లిష్ మెంట్ ఖర్చు శాతం



# పురపాలక శాఖ సాధించిన విజయాలు

## పట్టణ మౌలిక వసతుల కల్పనకు సిటీ ఛాలెంజ్ ఫండ్ :

❖ రూ. 300 కోట్లతో 787 పనులు చేపట్టబడ్డాయి.

- ఆంధ్రాప్రాంతం ... 50 పురపాలక సంస్థలు : రూ. 133 కోట్లు
- రాయలసీమ ప్రాంతం ... 18 పురపాలక సంస్థలు : రూ. 57 కోట్లు
- తెలంగాణా ... 46 పురపాలక సంస్థలు : రూ. 110 కోట్లు
- మొత్తం ... 114 పురపాలక సంస్థలు : రూ. 300 కోట్లు

### సమగ్ర చిన్న, మధ్యతరహా పట్టణాల అభివృద్ధి పథకం

ఐ.డి.ఎస్.ఎం.టి.

- ఇందులో చేర్చిన పట్టణాలు 72
- ఖర్చు రూ.68 కోట్లు
- అమలవుతున్న పథకాలు 11
- ఏర్పాటు చేసిన ఆస్థులు
  - దుకాణాలు - 4,324
  - కూరగాయల సంతలు - 1,750
  - ఆఫీసులు, దుకాణాల కోసం ప్రత్యేకించిన స్థలాల విస్తీర్ణం - 45,000 చదరపు మీటర్లు






### 118 పురపాలక సంస్థల్లో పట్టణ నీటి సరఫరా కార్యక్రమం ప్రగతి

| వివరాలు | 1991 వరకు | 1991-94 | ప్రస్తుతం నీటి సరఫరా | 2004 నాటికి నీటి సరఫరా |
|---|---|---|---|---|
| నీటి సరఫరా | 850 ఎం.ఎల్.డి. | 900 ఎం.ఎల్.డి. | 1,300 ఎం.ఎల్.డి. | 1,818 ఎం.ఎల్.డి. |
| ఖర్చు | ----- | 50 కోట్లు | వెచ్చించింది 550 కోట్లు | వెచ్చించాల్సింది 677 కోట్లు |
| | | | పూర్తయిన పథకాలు-61 | చేపట్టే పథకాలు-38 |

### రాజ్యాంగ 12వ షెడ్యూల్ ద్వారా పురపాలక సంస్థలకు సంక్రమించిన అధికారాలు

- పొందుపరిచిన అధికారాలు - 18
- సంక్రమించిన అధికారాలు - 13
- 11వ కేంద్ర ఫైనాన్స్ కమిషన్ కేటాయింపుల్లో పురపాలక సంస్థలకు ఇచ్చింది - రూ.82 కోట్లు
- రెండో రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ కేటాయింపుల్లో పురపాలక సంస్థల వాటా - రూ.100 కోట్లు




## ఆర్థిక పరిస్థితి :

ఏ స్థానిక సంస్థకైనా సమర్థవంతంగా గరిష్ట సేవలు అందించాలంటే ఆర్థిక వనరులు అతి ప్రధానమైనవి. హైదరాబాద్ నగర పాలక సంస్థ 2002-03 సంవత్సరానికి "క్రిసిల్" సంస్థచే AA+(SO) గా రేటింగ్ చేయబడింది.

గత ఎనిమిదేళ్ళలో ఆస్తి పన్ను వసూళ్ళలో గణనీయమైన ప్రగతిని సాధించింది.


1995-96లో రూ. 36.39 కోట్లు. 2003-04లో రూ. 171 కోట్లు

2004-05లో రూ. 207 కోట్లు సాధించాలని లక్ష్యం.

1991-92లో కేవలం రూ. 24.15 కోట్లు కాగా 1994-95లో రూ. 29.16 కోట్లు మాత్రమే వసూలయ్యాయి.








## కృష్ణ మంచినీటి సరఫరా పథకం :



# హైదరాబాద్ ఎం.ఎం.టి.ఎస్.



- శరవేగంతో అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ నగరంలో పెరిగిపోతున్న ట్రాఫిక్ సమస్యకు పరిష్కార మార్గంగా భారతీయ రైల్వేలు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కలసి సంయుక్తంగా చేపట్టిన వినూత్న ప్రాజెక్టు - మల్టీ మోడల్ ట్రాన్స్‌పోర్టేషన్ సిస్టమ్.



- రూ. 178 కోట్లతో ఈ పథకాన్ని అమలు చేసారు. కిలోమీటరుకు సగటు వ్యయం రూ. 3.75 కోట్లు. ఇతర సబ్-అర్బన్ సిస్టమ్‌ల కంటే తక్కువ ఖర్చు.
- 2003 ఆగష్టు 9వ తేదీన సికింద్రాబాద్ - హైదరాబాద్ - లింగంపల్లి సెక్షన్‌పై





ఎం.ఎం.టి.ఎస్ రైళ్ల రాకపోకలు ప్రారంభమయ్యాయి. 2004 జనవరి రెండవ వారంలో సికింద్రాబాద్ - ఫలక్‌నుమాల మధ్య రైళ్ల రాకపోకలు ప్రారంభం కావచ్చు.

- ప్రయాణీకులకు స్టేషన్లు అందుబాటులో ఉంచేందుకు అప్రోచ్ రోడ్లు అభివృద్ధి పరచబడ్డాయి. అనేక సేష్టన్ల వద్ద మోడల్ బస్ బేలు ఏర్పాటు చేయడం జరిగింది.

## "హుడా" పూర్తి చేసిన ఫ్లై ఓవర్లు (1997-2000) :

1. ఎయిర్‌పోర్టు జంక్షన్
2. సికింద్రాబాద్ సి.టి.ఒ. జంక్షన్
3. హరిహర కళాభవన్
4. తార్నాకా జంక్షన్
5. మాసబ్ ట్యాంక్ జంక్షన్
6. బషీర్‌బాగ్ జంక్షన్
7. నారాయణగూడ జంక్షన్
8. నయాపూల్ వద్ద సమాంతర వంతెన
9. తెలుగుతల్లి, అంబేద్కర్ విగ్రహ జంక్షన్ (పూర్తి కావస్తోంది)

| | | |
|---|---|---|
| ఫ్లై ఓవర్ల మొత్తం పొడవు | .. | 4661 మీటర్లు |
| మొత్తం వ్యయం | .. | రూ. 62 కోట్లు |

## విజయగాథలు

### హైదరాబాద్ నగరపాలక సంస్థ

| | |
|---|---|
| క్రిసిల్ వారి AA+, ఇక్రా వారి LAA+ రేటింగ్‌లు అందుకొన్న సంస్థ | |
| వరుసగా 3 ఏళ్ళు క్లీన్‌సిటీ అవార్డు | |
| 1,434 కిలో మీటర్ల రోడ్ల నిర్మాణం ఖర్చు | రూ.383 కోట్లు |
| 75 రోడ్ల విస్తరణ పనులు | రూ.60 కోట్లు |
| 24 లింక్ రోడ్ల ఏర్పాటు | రూ.10 కోట్లు |
| సేకరించిన మునిసిపల్ బాండ్ల విలువ | రూ.100 కోట్లు |
| పారిశుద్ధ్య పనులు ప్రైవేటీకరణ | 70 శాతం |

## విజయగాథలు

### హైదరాబాద్ నగరపాలక సంస్థ

| | |
|---|---|
| ఆస్థి పన్ను విధింపులో స్వయం అంచనా విధానం ప్రవేశపెట్టిన ఘనత. | |
| నిర్వహణ వ్యయంలో తగ్గుదల | 20 శాతం |
| 1999 నాటికి సంస్థ ఆదాయం | రూ. 106 కోట్లు |
| 2002-03 నాటికి ఆదాయం | రూ. 507 కోట్లు |





## విశాఖపట్టణానికి గోదావరి మంచినీటి సరఫరా పథకం :

- విశాఖపట్టణానికి రూ. 450 కోట్లతో గోదావరి మంచినీటి సరఫరా పథకం చేపట్టబడింది.
- ఏలేరు ఎడమ ప్రధాన కాలువ ద్వారా 5 టి.ఎం.సిల గోదావరి జలాలను విశాఖపట్టణానికి పంప్ చేస్తారు.

## విజయ గాథలు

### విశాఖపట్నం నగరపాలక సంస్థ

| | 1994 నాటి పరిస్థితి | ప్రస్తుత పరిస్థితి |
|---|---|---|
| రోడ్ల పొడవు | 940 కి.మీ | 1,335 కి.మీ |
| మురుగునీటి కాల్వలు | 1,320 కి.మీ | 1,932 కి.మీ |
| వీధి దీపాలు ఏర్పాటైంది | 920 కి.మీ | 1,232 కి.మీ |
| నిర్వహణ వ్యయం | 42% | 23% |
| ఆదాయం | 100 కోట్లు | 157 కోట్లు |
| ప్రైవేటీకరణ | లేదు | 60% |

## విజయగాథ :

### రాజమండ్రి మున్సిపల్ కార్పోరేషన్ :

| | 1994లో ఎలా ఉంది? | నేడు ఎలా ఉంది? |
|---|---|---|
| రోడ్లు - రోడ్ల పొడవు | 64.64 కి.మీ | 457.58 కి.మీ |
| మురుగు కాలువల నిడివి | 266.08 కి.మీ | 569.00 కి.మీ |
| వీధిదీపాలు - కి.మీలో | 3.00 కి.మీ | 35.00 కి.మీ |
| సిబ్బందిపై ఖర్చు | 41.00% | 27.88% |
| ఆదాయం | రూ. 10.95 కోట్లు | రూ. 38.14 కోట్లు |
| ప్రైవేటీకరణ | లేదు | 73.00% |
| నీటి సరఫరా | 33.00 ఎం.ఎల్.డి | 54.5 ఎం.ఎల్.డి |

## విజయగాథలు

### తిరుపతి

| | 1994 నాటి పరిస్థితి | ప్రస్తుత పరిస్థితి |
|---|---|---|
| రోడ్లు పొడవు | 113.40. కిమీ | 205.58 కిమీ. |
| మురుగునీటి కాల్వలు | 114.48 కిమీ | 352.00 కిమీ |
| వీధి దీపాలు ఏర్పాటైంది | 76 కిమీ | 201.50 కిమీ |
| నిర్వహణ వ్యయం | 62 % | 22% |
| ఆదాయం | 7.57 కోట్లు | 39.98 కోట్లు |
| ప్రైవేటీకరణ | లేదు | 60% |
| నీటి సరఫరా | 72 (ఎల్పీసీడీ) | 140 (ఎల్పీసీడీ) |





## విజయగాథలు

### రామగుండం పురపాలక సంఘం

- ఆంధ్రప్రదేశ్‌లో మొదటిసారిగా 24 గంటలు నీటి సరఫరా ప్రారంభించిన ఘనత.
- డి.ఎఫ్.ఐ.డి. క్రింద 24 మురికివాడల్లో అమలవుతున్న పనుల విలువ — రూ.4 కోట్లు
- అదనంగా సింగరేణి కాలరీస్ నుంచి సేకరించింది — రూ.4 కోట్లు
- పారిశుద్ధ్యం కోసం కేటాయించిన మూడు చక్రాల సైకిళ్ళు — 101
- పారిశుద్ధ్యం కోసం మహిళా బృందాలకు ఇచ్చిన డంపర్ ప్లేసర్‌లు — 6

## విజయగాథలు

### రామగుండం పురపాలక సంఘం

- డ్వాక్రా బృందాలకు వర్మి కంపోస్టింగ్, నర్సరీల పెంపకాల్లో శిక్షణ
- తారు రోడ్లుగా మార్చిన రహదారులు — 80 శాతం
- వీధి దీపాలు ఏర్పాటు చేసిన ప్రాంతం — 90 శాతం
- విస్తరణ పూర్తి అయిన ప్రధాన రోడ్లు — 4
- ఏర్పాటు అయిన దుకాణాలు — 500
  విలువ — రూ.2 కోట్లు

## విజయగాథలు

### విజయవాడ, గుంటూరు, తెనాలి, మంగళగిరి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ :

- **ఇబ్రహీం పట్టణంలో గూడ్స్ కమ్ ట్రక్కు టెర్మినల్ అభివృద్ధి.**
  విజయవాడ నగరంలో ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి V.G.M.T.U.D.A. రూ. 30 కోట్ల ఖర్చుతో 77 ఎకరాలలో ఈ టెర్మినల్‌ను నెలకొల్పుతోంది.
- **కాళేశ్వరరావు మార్కెట్ వద్ద ఫ్లై ఓవర్.**
  విజయవాడ వన్ టౌన్, టూ టౌన్‌లను అనుసంధానం చేసేందుకు రూ. 60 కోట్ల వ్యయంతో ఈ ఫ్లై ఓవర్ నిర్మింపబడుతోంది.
- **ఏలూరు రోడ్డు విస్తరణ**
  రూ. 12 కోట్ల ఖర్చుతో ఇది చేపట్టబడింది.

### విశాఖపట్టణం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (వుడా) :

- విశాఖ - భీమిలి బీచ్ రోడ్డు (స్వర్ణాంధ్రసాగర్ తీర్థం రోడ్డు) ప్రారంభమైంది.
- 4 లేన్ల రోడ్డు వేయబడుతోంది.
- విశాఖ - భీమిలి మధ్యగల పర్యాటక, డచ్ వారసత్వ ప్రదేశాలను కలిపే కారిడార్
- విజయనగరం వద్దగల పెద్ద చెరువు పునరుద్ధరణ పనులు రూ. 2.5 కోట్లతో ప్రారంభమయ్యాయి.
- రుషికొండ, కప్పులపాడల వద్ద సైట్స్ అండ్ సర్వీసెస్ అభివృద్ధి చేయబడ్డాయి.





### రాష్ట్రంలోని పట్టణ ప్రాంతాలలో రోడ్ల విస్తరణ విజయగాథ :

- హైదరాబాద్ నగర్ పాలక సంస్థలో రూ. 57 కోట్లతో 153 రోడ్లు వెడల్పు చేయబడ్డాయి.
- రాష్ట్రంలోని అన్ని పురపాలక సంస్థలలో 277 రోడ్లను వెడల్పు చేసే బృహత్ పథకం చేపట్టబడింది.



- నగదు నష్ట పరిహారానికి బదులుగా అదనపు ఎఫ్.ఎస్.ఐ ఇవ్వడం వల్ల రోడ్ల విస్తరణ విజయవంతమైంది.
- రూ. 800 కోట్ల విలువచేసే భూమి తీసుకోబడింది.

### కంప్యూటరీకరణ, అకౌంట్ల తయారీ :

- 1200 సంవత్సరాల వార్షిక రికార్డులు తయారీ
- 500 ఏళ్ళ ఆడిట్ పూర్తి

- ఆస్తి పన్ను, జనన, మరణ, డి అండ్ ఒ ట్రేడ్‌లకు చెందిన 75 లక్షల రికార్డుల కంప్యూటరీకరణ
- మున్సిపాలిటీలలో అన్ని పౌర సేవల కల్పనకు మెగా - కియోస్క్ మోడల్

## ఇ-సేవ :

- 118 పురపాలక సంఘాలలో 238 ఇ-సేవ కేంద్రాలు నిర్మింపబడ్డాయి. వాటిలో 60 ప్రారంభమయ్యాయి.




## సిటిజన్స్ ఛార్టర్ :

- 2001 నుంచి పురపాలక సంఘాలలో సిటిజన్స్ ఛార్టర్ ప్రవేశ పెట్టబడింది.
- 94% పరిష్కార సాధన





## మహిళా సాధికారత సాధన :

- మొత్తం స్వయం సహాయక గ్రూపులు .. 66,020
- మొత్తం సభ్యులు .. 12,28,180
- గ్రూపులు పొదుపు చేసిన మొత్తం .. రూ. 80 కోట్లు
- పొందిన రుణ మొత్తం .. రూ. 230.37 కోట్లు

## ముఖ్యమైన ప్రాజెక్టులు :

- పారిశుద్ధ్యానికి ట్రాక్టర్లు .. 165
- డంపర్ ప్లేసర్స్ .. 25
- ఫాగింగ్ మిషన్లు .. 10
- వాటర్ ట్యాంకర్లు .. 10

## ఎస్.జె.ఎస్.ఆర్.వై / ఎన్.ఎస్.డి.పి క్రింద

మహిళా గ్రూపులు నిర్వహించిన పనులు.. 32,435 రూ. 83.97 కోట్లు

### పురపాలక సంస్థల పనితీరు అంచనా వ్యవస్థ

(12 పనితీరు సూచికలు, 5 అమలు సూచికలతో కచ్చితమైన పనితీరు అంచనా వ్యవస్థ ఏర్పాటు)

**ప్రధానమైన పనితీరు సూచికలు**

| సూచిక పేరు | ప్రగతి |
|---|---|
| పన్నుల వసూళ్లు | 90 నుంచి 98.34 శాతం పెరుగుదల |
| నీరు-మీరు | 73.38 ఎల్.సి.ఎం. నీటి ఘనపరిణామం |
| చెత్తపదార్థాల ఏరివేత | 2003కు పెరుగుదల 95 శాతం |
| మొక్కలు నాటడం (2001-03 మధ్యకాలంలో) | 30 లక్షలు |

## పురపాలక సంస్థల పనితీరు అంచనా వ్యవస్థ

(12 పనితీరు సూచికలు, 5 అమలు సూచికలతో కచ్చితమైన పనితీరు అంచనా వ్యవస్థ ఏర్పాటు)

**ప్రధానమైన పనితీరు సూచికలు**

| సూచిక పేరు | ప్రగతి |
|---|---|
| సిటిజెన్స్ చార్టర్ | - 2002-03లో 93 శాతం అమలు |
| రోడ్ల అభివృద్ధి | - 2002-03లో 898 కి.మీ. దూరం |
| మురుగునీటి కాల్వల అభివృద్ధి | - 2002-03లో 570 కి.మీ. పొడవు |
| జమాఖర్చుల తుది పరిశీలన | - 500 సం. ఖాతాల తనిఖీ |

### పట్టణ వెలుగు

- 32 పట్టణాలలో అమలు
- డి.ఎఫ్.ఐ.డిచే 11 కొత్త పట్టణాలకు అనుమతి
- ప్రాజెక్టు వ్యయం రూ. 745 కోట్లు

| | పనుల సంఖ్య | మొత్తం | కి.మీ |
|---|---|---|---|
| రోడ్లు, డ్రయిన్లు | 989 | 170 కోట్లు | 1827 |
| నీటి సరఫరా | 478 | 42 కోట్లు | 425 |

రూ. 130 కోట్ల పనులు పూర్తయ్యాయి.





## మురికివాడల అభివృద్ధి

- జాతీయ మురికివాడల అభివృద్ధి కార్యక్రమం కింద వెచ్చించిన నిధులు - రూ.188.74 కోట్లు
- డి.ఎఫ్.ఐ.డి. కింద రోడ్లు, కాల్వల నిర్మాణం చేపట్టిన మురికివాడలు - 1,137

### సమగ్ర స్వల్ప వ్యయ పారిశుద్ధ్యం (ఐ.ఎల్.సి.ఎస్) :

- పురపాలక సంఘాలలో 5.17 లక్షల మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టబడింది.
- రూ. 180 కోట్ల ఖర్చుతో 4 లక్షల యూనిట్లు నిర్మాణంలో ఉన్నాయి.
- రూ. 12 కోట్ల ఖర్చుతో 3 వేల సీట్లతో 300 సామాజిక మరుగుదొడ్లు నిర్మాణంలో ఉన్నాయి.
- 7 వేల మున్సిపల్ / ప్రభుత్వ పాఠశాలల్లో 35 వేల మరుగుదొడ్లు నిర్మింపబడతాయి.

# క్రిసిల్ అవార్డులు - 2003

## ఆంధ్రప్రదేశ్ 50% అవార్డులను కైవసం చేసుకుంది :


- యావత్ దేశానికి క్రిసిల్ 10 అవార్డులను ప్రకటించగా అందులో 5 ఆంధ్రప్రదేశ్‌కే వచ్చాయి.
- 4 ప్రధమ బహుమతులలో 2 ఆంధ్రప్రదేశ్‌కు వచ్చాయి. హైదరాబాద్ నగర పాలక సంస్థలో అకౌంటింగ్ సంస్కరణలు, విశాఖపట్టణంలో ఇ-గవర్నెన్స్‌కు ఈ బహుమతులు వచ్చాయి. విశాఖపట్టణం, విజయవాడలలో ఇ-గవర్నెన్స్‌కు రెండు ద్వితీయ బహుమతులు వచ్చాయి.


## "హుడా" అవార్డులు

- 1998లో ప్రియదర్శిని వృక్షమిత్ర అవార్డులు
- 2000, 2001 సంవత్సరాలలో గ్రీన్ సిటీ అవార్డు
- 1999 ఏపి స్టేట్ వన మిత్ర అవార్డు
- 2002లో గుడ్ గవర్నెన్స్ ఇండియాచే ఎక్సలెన్స్ అవార్డు
- కేంద్ర ప్రభుత్వం నుంచి ఏపియుఎస్‌పి ఇ-గవర్నెన్స్ అవార్డును గెలుచుకుంది.







## విజయగాధలు

- ఖమ్మం జిల్లాలో దమ్మపేట, సత్తుపల్లి మండలాలలో 98% ఇళ్లకు, 100% పాఠశాలలకు మరుగుదొడ్ల వసతి కల్పింపబడింది
- నిజామాబాద్ జిల్లాలో ఒక ఏడాదిలో ఒక లక్ష ఇళ్లలో మరుగుదొడ్లు నిర్మింపబడ్డాయి
- వాటిలో 98% వినియోగింపబడుతున్నాయి

## విజయగాధలు

- టాయిలెట్-కమ్-బాత్‌రూం మహిళలను విశేషంగా ఆకర్షిస్తూ ఆ పథకం విజయానికి దోహదపడుతోంది
- అనేక గ్రామ పంచాయితీలు/గ్రామాలు 100% మరుగుదొడ్ల నిర్మాణానికి కృషి చేస్తున్నాయి
- ఈ కార్యక్రమం ప్రశంసలు చూరగొంటూ ప్రజలకు తృప్తి కలిగిస్తోంది





## పాఠశాలల పారిశుద్ధ్యం

- మంజూరు చేసినవి 58,000
- 2003 నవంబర్ వరకు నిర్మించినవి 22,707
- 2004-05 నాటికి అన్ని పాఠశాలలు, అంగన్ వాడిలలో మరుగుదొడ్లు నిర్మించాలని ప్రతిపాదింపబడింది

## నీరు-మీరు

- 12వ జన్మభూమిలో భాగంగా 01-05-2000లో నీరు-మీరు ప్రారంభం.
- ప్రాజెక్టులలో నీటి సంరక్షణ పట్ల అవగాహన కల్పించడం ఈ పథకం ప్రధాన ఉద్దేశం.
- భూగర్భంలో నీటి మట్టం ఎంత దిగువన వున్నది అనే దాన్ని బట్టి మండలాల వర్గీకరణ
- వాటర్‌షెడ్ కమిటీలు, వన సంరక్షణ సమితులు, నీటి వినియోగదారుల సంఘాల వంటి స్వయం సహాయక సంఘాలకు పనుల అప్పగింత.
- నీటి సంరక్షణలో ప్రజల భాగస్వామ్యం ఎక్కువగా వుండేలా చూడడానికి కృషి.
- ఇందుకోసం ప్రజాప్రతినిధులు, అధికారులు, స్వచ్ఛందసంస్థలు, స్వయం సహాయక సంఘాల ప్రతినిధులతో రాష్ట్రం, జిల్లా, నియోజకవర్గం, మునిసిపాలిటీ, మండలం, గ్రామస్థాయిలలో కమిటీల ఏర్పాటు.



## సాధించిన ప్రగతి

- రూ. 2422 కోట్ల పెట్టుబడితో 18,523 లక్షల ఘనపుమీటర్ల అదనపు నీటి నిల్వ సౌకర్యం ఏర్పాటు.
- 2000-2001 మధ్య 0.54 మీటర్ల భూగర్భ జల మట్టం పెరుగుదల.
- 2001-2002 మధ్య 1.23 మీటర్ల పెరుగుదల.
- 2002-2003 నవంబరు నాటికి 0.29 మీటర్ల పెరుగుదల.
- 2000 మే నెలలో 17,952 బోరు బావులు ఎండిపోగా జల సంరక్షణ చర్య ఫలితంగా 2002 మే నాటికి వాటి సంఖ్య 4,111కు తగ్గింది.
- నీరు రవాణా చేయవలసిన జనావాసాలు

  2000మేలో 1083 ఉండగా మే 2002 నాటికి 537కు తగ్గింది.











క్రమంగా ఏకీకృతం

మాతన్వం, స్థిరత్వం.

వం, శ్రేష్ఠతాన్వేషణ,

ది.

అభివృద్ధి ప్రక్రియ

- మన కృషి అంతా మన ప్రజల శ్రేయస్సుకు, సంక్షేమానికి దోహదపడాలి. వారికి అందజేసే సేవలపై వారి సంతృప్తి స్థాయిని మెరుగుపరచడం.

❖ ఇది పనుల ప్రాధాన్యతా కార్యక్రమం కాదు - అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యపు స్ఫూర్తి - జన్మభూమి స్ఫూర్తిని మళ్ళీ పునరుద్ధాటింపచేయాలి.

❖ జన్మభూమి - అన్ని వర్గాల ప్రజల జీవన విధానంలో శ్రేష్ఠతను సాధించడానికి ఉద్దేశించడమైంది.

❖ జన్మభూమి ఒక స్ఫూర్తి. స్వర్ణాంధ్రప్రదేశ్ లక్ష్యం. విజన్ అందుకు సాధనం.

❖ జన్మభూమి - ఏడాదిలో రెండు సార్లు ప్రజలు, ప్రభుత్వం సంక్షేమ చర్యలలో పాల్గొనే ప్రధాన వేదిక.

❖ ప్రభుత్వంలోని సంబంధిత శాఖలు, ఏజెన్సీలు అన్ని తమసేవలను ఒకే చోట అందజేసేందుకు కూడ జన్మభూమి కార్యక్రమం ప్రయుక్తంగా వుంటుంది.

❖ ప్రజలు దీనిని స్వంత కార్యక్రమంగా భావిస్తున్నారు - మన కృషితో మన గ్రామాలను, పట్టణాలను అభివృద్ధి పరచడానికి కట్టుబడి వుండాలి. ప్రజా స్పందన సర్వేలో జన్మభూమి అత్యంత ఆమోద యోగ్యమైన కార్యక్రమంగా పరిగణించడం జరిగింది.

❖ అనేక రంగాలలో ఆంధ్రప్రదేశ్ విశిష్టతను సాధించింది. ఒక బృందంగా పనిచేస్తున్న అధికారుల, అనధికారుల కృషి కారణం. భవిష్యత్తుకు మనం పునాది వేశాము. ఫలితాలూ కనపడుతున్నాయి. గత 5 సంవత్సరాల నుండి పునరావృతమవుతున్న కరవు కారణంగా అభివృద్ధి కొంత కుంటుపడింది.

❖ సమర్థవంతమైన సేవలను అందించడంలో ప్రజలలో, ముఖ్యంగా అణగారిని వర్గాలలో విశ్వాసాన్ని ప్రోది చేయడం జరుగుతున్నది.

❖ పందొమ్మిది విడతలుగా ఇప్పటివరకు జన్మభూమి కార్యక్రమాన్ని అమలు చేయడం జరిగింది.





❖ రైతులకు, మహిళలకు ప్రాధాన్యతనిస్తూ 19వ విడత జన్మభూమిని 2003 జూలై 1 నుండి 10 వరకు అమలు చేయడమయింది.

❖ బలహీన వర్గాలకు, రైతులకు, మహిళలకు ప్రాధాన్యతను కల్పిస్తూ 1997, 1998 సంవత్సరాలలో నాలుగేసి విడతలు, 1999లో 2 విడతలు, 2000 లో 3 విడతలు, 2001, 2002 లో రెండేసి విడతలు, 2003లో 2 విడతలుగా ఈ కార్యక్రమాన్ని అమలు చేయడమైంది.

## జన్మభూమి : ప్రాధాన్యతాంశాలు :

❖ బలహీనవర్గాలు, రైతులు, మహిళల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ సంవత్సరంలో రెండుసార్లు జన్మభూమిని నిర్వహించడం జరుగుతుంది.

❖ ప్రభుత్వ సేవలను వికేంద్రీకరించి ప్రజలకు సన్నిహితంగా తీసుకువెళ్ళడంలో భాగంగా గ్రామసభలతో పాటు ఉచిత పశువైద్య, ఆరోగ్య, చేయూత శిబిరాలను నిర్వహించడం జరుగుతోంది.

## 1 నుండి 18వ విడతల జన్మభూమి కార్యక్రమం సాధించిన విజయాలు :

## వ్యక్తిగత కుటుంబ అవసరాలు (ఐ.ఎఫ్.ఎన్)

❖ 73.35 లక్షల వ్యక్తిగత అవసరాలను స్వీకరించడం జరిగింది.

❖ 64.74 లక్షల (86%) అవసరాలను పరిష్కరించడమైంది.

❖ ఆర్థికేతర సామాజిక అవసరాలు (ఎన్.ఎఫ్.సి.ఎన్)

❖ 1 నుండి 18 విడతల జన్మభూమిలో 3.09 లక్షల ఆర్థికేతర సామాజిక అవసరాలను స్వీకరించడం జరిగింది.

❖ 2.86 లక్షల (93%) ఆర్థికేతర సామాజిక అవసరాలను పరిష్కరించడమైంది.



## 19వ విడత :

- రైతులకు, మహిళలకు ప్రాధాన్యతనిస్తూ 2003 జూలై 1 నుండి 10 వరకు 19వ విడత జన్మభూమి కార్యక్రమాన్ని రాష్ట్రంలో నిర్వహించడమైంది.

## వ్యక్తిగత కుటుంబ అవసరాలు (ఐ.ఎఫ్.ఎన్)

- 19వ విడత జన్మభూమి కార్యక్రమం సమయంలో 1,16,95,085 వ్యక్తిగత విజ్ఞప్తులు స్వీకరించడం జరిగింది.
- 58,92598 విజ్ఞప్తులు రేషన్ కార్డులకు సంబంధించినవి (50.39%).
- 21,21,745 విజ్ఞప్తులు ఇళ్ళ స్థలాలకు సంబంధించినవి (18.14%).
- 10,52,408 విజ్ఞప్తులు పింఛనులకు సంబంధించినవి (9%).
- 7,81,871 విజ్ఞప్తులు గృహనిర్మాణానికి సంబంధించినవి (6.69%).





- పారిశుద్ధ్య మరుగుదొడ్ల కోసం 6,13,490 ఫిర్యాదులు (5.25%).
- ఆర్థిక సహాయం కోసం 3,34,240 ఫిర్యాదులు (2.86%).
- దీపం గ్యాస్ కోసం 1,48,996 ఫిర్యాదులు (1.27%)
- ఇతర అవసరాల కోసం 7,49,737 ఫిర్యాదులు (6.41%).

## ఆర్థికేతర సామాజిక అవసరాలు :

- 19వ విడత జన్మభూమి కార్యక్రమంలో 33883 ఆర్థికేతర సామాజిక ఫిర్యాదులు అందాయి.

## ఆర్థికపరమైన సామాజిక అవసరాలు :

- 19వ విడత జన్మభూమి కార్యక్రమంలో 66,676 ఆర్థికపరమైన సామాజిక ఫిర్యాదులు అందాయి.
- అర్హమైన కేసులను పరిశీలించడానికి, అన్ని కేసులను పరిష్కరించడానికి చర్యలు తీసుకోవడం జరుగుతోంది.

## సామాజిక పనులు :

- స్థానిక స్థాయిలో లభించిన అన్ని నిధులను సేకరించిన తరువాత ముఖ్యమైన లోటుపాట్లను పూడ్చటం కోసం ఒక్కొక్క శాసనసభ నియోజకవర్గానికి కేటాయింపులను రూ. 35 లక్షలకు పరిమితం చేయడమైంది. ఎస్.జి.ఆర్.వై. (స్పెషల్ కాంపొనెంట్) కింద లభించిన ఆహారధాన్యాలను కూడా సేకరించడమైంది.
- ప్రజావిరాళంపై వత్తిడి చేయకుండా షెడ్యూల్డు కులాలు/షెడ్యూల్డు తెగల నివాస ప్రాంతాలకు వినియోగించే నిమిత్తం శాసనసభ నియోజకవర్గం స్థాయిలో రూ. 12 లక్షలను ప్రత్యేకించడమైంది. స్వీకరించిన చోట ఎక్కడైనా ప్రాధాన్యతనివ్వడం.
- గ్రామీణ ప్రాంతాలలో 30%, పట్టణ ప్రాంతంలో50% ప్రభుత్వ విరాళం ఇవ్వాలి. అధిక విరాళాలకు ప్రాధాన్యతనివ్వాలి.

- రూ. 2311.30 కోట్లు విలువ చేసే 1,54,734 పనులు మంజూరు చేయబడినవి.
- రూ. 2162.62 కోట్లు విలువ చేసే 1,48,348 పనులు చేపట్టబడినవి. ఇందులో ప్రభుత్వ వాటా రూ. 1260.77 కోట్లు నగదు రూపంలోను, రూ. 360.35 కోట్లు ఆహారధాన్యాల రూపంలోను, ప్రజావిరాళం రూ. 541.50 కోట్లు కలదు.
- 1,37,306 పనులను పూర్తి చేయడమైనది.
- రూ. 1379.15 కోట్ల ప్రభుత్వ వాటా చెల్లించడమైంది.

## సామాజిక చైతన్యమునకై జన్మభూమిలో చేపట్టిన ప్రచారాలు :

- అస్పృశ్యతా నివారణ.
- జోగినుల, అభాగినుల పునరావాసం.
- వరకట్న నిషేధం, మహిళలపై అత్యాచారాలను నివారించడం.
- బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన.
- పచ్చదనం - పరిశుభ్రం ఉద్యమం.
- ఎయిడ్స్, మలేరియా మొదలగు అంటువ్యాధుల గురించి ప్రజలను చైతన్యపరచడం.
- ప్రాథమిక పాఠశాలల్లో బడివయసు పిల్లలను చేర్పించడం.
- ఆరోగ్య, పశువైద్య, వికలాంగుల సంక్షేమ శిబిరాల నిర్వహణ.
- సమగ్రాభివృద్ధికై జన్మభూమి ప్రతిజ్ఞ.
- సమైక్యతా చిహ్నంగా మానవహారం ఏర్పాటు.





## పచ్చదనం - పరిశుభ్రం

- సెప్టెంబరు 10, 1998లో ప్రారంభం.
- ప్రతినెలా 3వ శనివారం "పచ్చదనం-పరిశుభ్రం దినం"గా పాటించబడుతుంది.
- ఇప్పటివరకు 62 సార్లు పచ్చదనం-పరిశుభ్రం అమలు పరచబడింది.
- 62వ విడత 20 డిసెంబరు, 2003న జరుపబడినది.



## కార్యక్రమ ప్రాధాన్యతాంశాలు :

1) నీటి సంరక్షణ
2) పారిశుధ్యం
3) మొక్కలు నాటడం, వాటి సంరక్షణ
4) కాలుష్య నివారణ
5) ప్రజారోగ్యంపై చైతన్యం

- ఈ కార్యక్రమం అన్ని విద్యా సంస్థలు, పరిశ్రమలు, ప్రభుత్వ కార్యాలయాలు, ఆరోగ్య కేంద్రాలు, అన్ని పంచాయితీలు మరియు మున్సిపాల్టీలలో ప్రజాభాగస్వామ్యంతో జరుపబడుతున్నది.







## పచ్చదనం-పరిశుభ్ర దినమున చేపట్టబడు కార్యక్రమాలు :

- అన్ని విద్యా సంస్థల, పరిశ్రమల, కార్యాలయాల, ఆరోగ్య కేంద్రాల పరిసరాల పరిశుభ్రత, మొక్కలు నాటడం, కార్యాలయ గదులు, ఫైళ్ళు, అలమరాలు, కుర్చీలు శుభ్రం చేయడం.
- అనువైన ప్రదేశాలలో మొక్కలు నాటడం, వాటి సంరక్షణ.
- ఆరోగ్యం, పరిశుభ్రత మరియు పర్యావరణ పరిరక్షణపై ప్రజలు, విద్యార్థులచే ర్యాలీల నిర్వహణ.
- త్రాగునీటి బోర్లను, బావులను, చెరువులను శుభ్రపరచడం, క్లోరినేషన్.
- రోడ్లను, మురుగుకాల్వలను శుభ్రపరచడం.
- మార్కెట్‌యార్డులు, ఆట స్థలాలు, పార్కులను శుభ్రపరచడం.
- చెత్తకుప్పల తొలగింపు, నిలువనీరు ప్రదేశాల శుభ్రత.
- పాఠశాలల, ఆరోగ్య కేంద్రాల, ప్రభుత్వ సంస్థల భవనాలను పరిశుభ్రపరచి సున్నం వేయడం.

# ముగింపు

- ఈ విధంగా గ్రామాలను, పట్టణాలను అన్ని రంగాలలో అభివృద్ధి పరచి స్వర్ణాంధ్ర ప్రదేశ్‌ను సాధించాలన్నదే మన లక్ష్యం.
- ఏ గ్రామంలో కూడా మంచి నీటి కొరత లేకుండా చూడడానికి ప్రభుత్వం కట్టుబడి వుంది.
- ప్రతి జనావాసానికి మోటారు వాహనాల ప్రయాణానికి అనువైన రోడ్లు నిర్మించాలని ప్రభుత్వం దృఢ దీక్షతో వుంది.
- గ్రామీణులకు మరింత మెరుగైన విద్యా, వైద్య సౌకర్యాలు అందించడానికి అంకిత భావంతో కృషి చేస్తాం.

- అన్ని విధాల గ్రామ ప్రాంతాల్ని అభివృద్ధి చేసి గ్రామీణుల ఆర్థిక స్థితిని మెరుగుపరచాలన్నదే మా ధ్యేయం.
- పట్టణాలలో మురికివాడలను పూర్తిగా అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం.
- ఐ.టి. ద్వారా ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత సులువుగా, మరింత మెరుగ్గా అందించడానికి చర్యలు.
- పట్టణాలలో మంచినీటి కొరతను శాశ్వతంగా నివారించాలన్నది మా ప్రభుత్వ ధ్యేయం.
- పారిశుద్ధ్యానికి మరింత ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుంది.
- పట్టణాల్లో చెత్తా, చెదారం తొలగింపు విషయంలో మరింత మెరుగైన చర్యలు చేపట్టడం జరుగుతుంది.
- వివిధ అభివృద్ధి కార్యక్రమాల ద్వారా మన గ్రామాలు, పట్టణాలు ఇతర రాష్ట్రాలకు అన్ని విధాల ఆదర్శంగా వుండేలా చేయాలన్నదే మా ప్రభుత్వ ఆకాంక్ష.